నిరీక్షణ..

- రేషన్‌కార్డుల్లో మార్పులు.. చేర్పులకు ఎదురుచూపులు
- స్పష్టతనివ్వని సర్కారు
- గ్రేటర్ వ్యాప్తంగా సుమారు 3లక్షల దరఖాస్తులు పెండింగ్
- కొత్త కార్డులు అసలే లేవ్..
- పౌరసరఫరాల శాఖ కార్యాలయాల చుట్టూ జనం ప్రదక్షిణలు
- రేషన్ కోటా, సంక్షేమ పథకాలకు నిరుపేదలు దూరం

నవతెలంగాణ-సిటీబ్యూరో

అంబర్‌పేట్ గోల్నాక ప్రాంతానికి చెందిన బొడ్డు శ్రీను తన పేరుతో పాటు ఇద్దరు పిల్లల పేర్లను రేషన్ కార్డులో చేర్చాలని కొన్నేండ్లుగా పౌర సరఫరాలశాఖ, రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాడు. 2016కు ముందు రేషన్ కార్డులో తన పేరు ఉన్నప్పటికీ.. ఉద్యోగుల తప్పిదం వల్ల అతని పేరు తొలగింపునకు గురైంది. దాదాపు 8 ఏండ్లుగా భార్య, కొడుకు పేర్లు మాత్రమే వస్తున్నాయి. ఈ విషయమై అధికారులను సంప్రదించి.. తిరిగి రేషన్ కార్డులో తన పేరుతోపాటు పిల్లల పేర్లను నమోదు చేయాలని విన్నవించినా మార్పులు.. చేర్పులు జరగలేదు. నిజానికి సర్కారు అందించే సంక్షేమ పథకాల(ఆరు గ్యారంటీలు) లబ్ది పొందాలంటే అతనితో పాటు ఇద్దరు పిల్లల పేర్లు తప్పనిసరిగా ఉండాలి. పుట్టుకతో లోపమున్న ఒక కుమారుడికి ప్రభుత్వ పింఛన్ సదుపాయం అందుకోలేక పోతున్నానని చెబుతున్నాడు. వాస్తవానికి ఇది ఒక్క బొడ్డు శ్రీనుకు ఎదురవుతున్న సమస్యే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది కుటుంబాల సమస్య. వివాహమైన ఎంతో మంది మహిళల పేర్ల నమోదు, వివాహం చేసుకుని వేరే కుటుంబం పెట్టుకున్నవారు కొత్త కార్డు కోసం.. వలస వెళ్లిన వారు కార్డు బదిలీ కోసం, పిల్లల పేర్లు

రేషన్ కార్డుల్లో నమోదు కోసం ఎదురు చూస్తున్నారు. కార్డుల నుంచి సభ్యుల పేర్ల తొలగింపు నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్నా.. చేర్పులకు మాత్రం ప్రభుత్వం అనుమతివ్వకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

31తో ఎనిమిదేండ్లు పూర్తి..!

గ్రేటర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో సుమారు 17.21 లక్షలకుపైగా రేషన్ కార్డులుండగా.. అందులో 59.02 లక్షల మంది సభ్యులున్నారు. ఇదిలావుంటే, హైదరాబాద్ తొమ్మిది సర్కిళ్ల పరిధిలోని రేషన్ షాపుల్లో అన్ని రకాల రేషన్ కార్డులు కలిపి 6.39లక్షలున్నాయి. కార్డుల్లో మార్పుల కోసం హైదరాబాద్ జిల్లాలో 1.14లక్షల అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయి. మూడు జిల్లాల పరిధిలో 3లక్షల దరఖాస్తులకు సంబంధించి సుమారు 9.5లక్షల మంది పేర్ల నమోదు కోసం ఎదురు చూస్తున్నట్టు పౌరసరఫరాల శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. పాత కార్డుల్లో మార్పులు, చేర్పులకు అనుమతులు ఇవ్వకుండా పెండింగ్‌కు ఈనెల 31తో ఎనిమిదేండ్లు పూర్తికానుంది. ఇన్నేండ్లుగా లక్షల మంది సర్కారు సంక్షేమ పథకాలకు దూరమయ్యారు. ప్రధానంగా సీఎంఆర్ఎఫ్, ఉపకార వేతనాలు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్లు అందడం లేదు. విద్యాసంవత్సరం సమయంలో కుల, ఆదాయ, ఈబీసీ సర్టిఫికెట్స్ వంటి దరఖాస్తులకు ఆహార భద్రత కార్డునే ప్రామాణికంగా తీసుకోవడంతో నానా అవస్థలు పడాల్సి వస్తోంది. ప్రభుత్వం ఇప్పటికైనా ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.

తొలగింపునకే ప్రాధాన్యత..

రేషన్ కార్డులోని సభ్యుల తొలగింపు నిరంతర ప్రక్రియగా తయారైంది. గడిచిన పదేండ్లలో వివిధ కారణాలతో లక్షలాది మంది సభ్యులు కార్డుల్లో నుంచి తొలగింపునకు గురయ్యారు. ఉదాహరణకు.. ఆహారభద్రత కార్డు కలిగిన కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే వారి పేర్లను రేషన్ కార్డుల నుంచి వెంటనే తొలగించేస్తున్నారు. కానీ కొత్త సభ్యులను చేర్చే విషయంలో మాత్రం సానుకూలమైన నిర్ణయం తీసుకోవడం లేదు. కొత్త సభ్యులను చేర్పించడానికి మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తులను స్వీకరిస్తున్నా.. వాటిల్లో నమోదు చేయడానికి పౌరసరఫరాల శాఖ ఆమోదం చెప్పడం లేదు. దీనివల్ల ఎంతో మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా ఉపయోగం లేదు. కుటుంబాల్లో సభ్యులు సంఖ్య పెరుగుతున్నా.. కార్డుల్లో సభ్యుల సంఖ్య పెరగకపోవడం పేదల పాలిట శాపంగా మారింది. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో..

ఇదే అంశంపై పలువురు ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం త్వరలో కొత్త కార్డుల జారీ ఉంటుందని స్పష్టం చేసింది. కానీ మ్యూటేషన్లు (రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులపై) స్పష్టతనివ్వలేదు. దీంతో ఈ సమస్యను ఎప్పుడు పరిష్కరిస్తారని పేదలంతా ఎదురు చూస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ ఆదేశాలు వచ్చే వరకు ఆగాల్సిందేనని అధికారులు చెబుతున్నారు. ఇలా కాకుండా రేషన్‌కార్డుల్లో మరణించిన వారి పేర్లు తొలగించినట్టుగానే కుటుంబంలో ఎవరైనా సభ్యులు చేరితే వారి పేర్లను ఎప్పటికప్పుడూ చేర్చడం నిరంతర ప్రక్రియగా కొనసాగాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి రేషన్ కార్డుల్లో సభ్యుల చేరికకు ఆమోదం తెలపాలని పలువురు కోరుతున్నారు.

1 నుంచి డీసెట్ అభ్యర్థులకు ధ్రువపత్రాల పరిశీలన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఐఈడీ), డిప్లొమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ (డీపీఎస్ఈ) కోర్సుల్లో 2024-26 బ్యాచ్ ప్రవేశాల కోసం డీసెట్ ప్రవేశ పరీక్షలో అర్హత పొందిన అభ్యర్థులకు వచ్చేనెల ఒకటి నుంచి ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం కానుంది. ఈ మేరకు డీసెట్ కన్వీనర్, మోడల్ స్కూల్ అదనపు సంచాలకులు ఎస్ శ్రీనివాసాచారి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వచ్చేనెల ఆరో తేదీ వరకు ధ్రువపత్రాల పరిశీలన కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా డీసెట్‌కు 17,655 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా, 15,150 (85.96 శాతం) మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. తెలుగు మాధ్యమంకు 9,698 మంది దరఖాస్తు చేస్తే, 8,189 మంది పరీక్షకు హాజరయ్యారు.

వారిలో 6,644 (81.13 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంగ్లీష్ మాధ్యమానికి 7,197 మంది దరఖాస్తు చేయగా, 6,280 మంది పరీక్ష రాశారు. వారిలో 5,024 (80 శాతం) మంది పాసయ్యారు. ఉర్దూ మాధ్యమానికి 760 మంది దరఖాస్తు చేస్తే, 681 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 364 (53.45 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. ఇతర వివరాలకు https://deecet.cdse.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.

విజయసాయిరెడ్డికి ఊరట

నవతెలంగాణ-హైదరాబాద్

రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) గతేడాది క్రమశిక్షణ కమిటీ ఇచ్చిన నోటీసును తెలంగాణ హైకోర్టు రద్దు చేస్తూ తీర్పు చెప్పింది. చార్టెర్డ్ అకౌంటెంట్‌గా రూల్స్‌ను ఉల్లంఘించారని 2023 అక్టోబర్ 23న ఇచ్చిన నోటీసును విజయసాయి సవాల్ చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూరేపల్లి నందా మంగళవారం తీర్పు చెప్పారు.

pnb Housing Finance Limited

రిజిష్టర్డు ఆఫీసు: 9వ అంతస్తు, అంతిక్ష భవన్, 22, కె జి మార్గ్, న్యూ ఢిల్లీ-110001, ఫోన్స్ 011-23357171, 23357172, 23705414, Website : www.pnbhousing.com
బ్రాంచ్ ఆఫీసు: 4వ అంతస్తు, హర్డీ డెవిడ్‌సన్ షోరూమ్ పైన, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034

తేదినాటికి సవరించిన సెక్యూరిటి ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ (1)తో చదవగల సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 యొక్క చాప్టర్ 3 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

మేము, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 (ఇకమీదట "చట్టం"గా పేర్కొనబడును) యొక్క చాప్టర్ 3 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకమీదట 'పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్' పేర్కొనబడును) జారీచేసింది. వాయిదాలు/ వడ్డీని చెల్లించని కారణంగా అర్‌బిఐ/ నేషనల్ హౌసింగ్ బ్యాంక్ గైడ్‌లైన్స్ ప్రకారం నాన్-ఫర్మామింగ్ (ఎన్‌పిఏ) అసెట్స్‌గా మీ ఖాతా వర్గీకరించబడినందున దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/ హామీదారులందరికీ మా అధీకృత అధికారి ద్వారా సరదు డిమాండ్ నోటీసు జారీచేయబడినది. వాటి విషయాలలో అసలు వాయిదాలు, వడ్డీని చెల్లించుటలో మీరు డిఫాల్ట్ అయినారు. తదుపరిగా, కారణాలతో, మీరు డిమాండ్ నోటీసును స్వీకరించుటలో తప్పించుకుంటున్నందున సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద కూడా డిమాండ్ నోటీసును ఈ ప్రచురణ చేస్తున్నాం. తాజా వడ్డీ మరియు చార్జీలతోపాటుగా పై పేర్కొన్న మొత్తాలను ఈ డిమాండ్ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజుల వ్యవధిలోపు పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్ వారికి చెల్లించుటకు మీమ్మల్ని కోరుతున్నాం, విఫలం చెందితే రుణగ్రహీతలు/ హామీదారుల సెక్యూర్డు అసెట్స్ స్వాధీనంలోకి తీసుకొనుటతోసహా సెక్యూర్డు అసెట్స్ యొక్క అన్ని లేదా ఏదేని ఒక లేదా మరిన్నింటిపై సదరు చట్టం సెక్షన్ 13(4) యొక్క నియమాలతో అన్ని లేదా ఏదేని అవసరమైన చర్య/ చర్యలు పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్ చేపట్టును.

పబ్లిక్ లేదా ప్రైవేట్ ట్రీటీ నుండి టెండరు, బహిరంగ వేలం ద్వారా, కోటేషన్లు ఆహ్వానించుట ద్వారా సెక్యూర్డు అసెట్స్ అమ్మకం నోటీసు ప్రచురణ తేది నాటికి మాత్రమే పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్‌చే వెచ్చించిన అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోసహా బాకీపడిన పూర్తి బకాయిలను మీ టెండరు/ చెల్లించుటకు కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నియమాల క్రింద మీ శ్రద్ధను ఆహ్వానిస్తున్నాం. పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్‌చే వెచ్చించిన ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోసహా బాకీపడిన బకాయిల పూర్తి మొత్తాలను పబ్లిక్ లేదా ప్రైవేట్ ట్రీటీ ద్వారా నుండి బహిరంగ వేలం, కోటేషన్లు, టెండర్లు ఆహ్వానించుట ద్వారా సెక్యూర్డు ఆస్తుల అమ్మకం కొరకు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా చెల్లించనట్లయితే, ఆ తరువాత సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి మీకు అధికారం ఉందదని దయచేసి గమనించగలరు. తదుపరిగా, పై పేర్కొన్న సెక్యూర్డు అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఏదేని రూపంలో బదిలీచేయుట నుండి సదరు చట్టంలోపు సెక్షన్ 13(13) క్రింద మీరు నిషేధించబడినారు.

రుణ ఖాతా నెం.లు	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత(ల) పేరు/ చిరునామా	హామీదారుల పేరు & చిరునామా	తాకట్టుపెట్టిన ఆస్తులు	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు తేదినాటికి బాకీపడిన మొత్తం
HOU/ HYD/ 1118/ 602016 బి.ఓ: బంజారా హిల్స్,	శ్రీ శివ కుమార్ హెచ్ తండ్రి ప్రహ్లాద్ దత్తురావు, ఫ్లాట్ నెం.108, 1అంతస్తు, బ్లాక్ 3 అర్జున్, క్రుషి డిఫెన్స్ కాలనీ, పటాన్‌చెరు, హైదరాబాద్, తెలంగాణ-502319. ఇంకా ఇక్కడ:ఎఫ్‌నెం.క్యూ11, ఓం శ్రీశాంతి హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ, ఎస్‌యుఎస్ రోడ్, విమ్మురత్ చౌక్ పాషన్, పూణే, మహారాష్ట్ర-411021. ఇంకా ఇక్కడ: 17 4 178, మనహళ్లి రోడ్, మహేష్ నగర్, బీదర్, కర్నాటక-585403. ఇంకా ఇక్కడ: కల్‌సాప్ట్ ప్రైవేట్ లిమిటెడ్, సర్వే 3201 సి, బద్వాన్, టోయోట షోరూమ్ దగ్గర, పూణే, మహారాష్ట్ర 411021. శ్రీమతి శేకుంతల భర్త ప్రహ్లాద్ దత్తు రావు, ఫ్లాట్ నెం.108, 1 అంతస్తు, బ్లాక్ 3 అర్జున్, క్రుషి డిఫెన్స్ కాలనీ, పటాన్‌చెరు, హైదరాబాద్, తెలంగాణ-502319. ఇంకా ఇక్కడ: 17 4 178, మనహళ్లి రోడ్, మహేష్ నగర్, బీదర్, కర్నాటక-585403.	వర్తించదు	సెక్యూర్డు ఆస్తి వివరాలు: షెడ్యూలు ఆస్తి: ఏ: పటాన్‌చెరు గ్రామం, పట్టణం మరియు మండలం , సంగారెడ్డి జిల్లా, (పూర్వపు మెదక్ జిల్లా) వద్దగల సర్వే నెం.లు 229, 249, 250, 251, 264, 265, 266, 267, 268, 269, 270, 271, 272, 273, 274, 276, 277, 294, 295/A, 295/AA, 296, 297/A, 297/AA, 298, 299/A2, 302, 303/A, 303/AA, 304/A, 304/AA, 305/A, 305/AA, 305/3, 308/A, 308/AA, 308/E, 309, 310 లోని 5435చ.మీ.లకు సమానమైన 6500చ.గ.ల విస్తీర్ణపు ఒపెన్ ప్లాట్ మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: క్రుషి డిఫెన్స్ కాలనీ, దక్షిణం: సర్వే నెం.263 (పొరుగువారి భూమి), తూర్పు: సర్వే నెం.255& 256 (పొరుగువారి భూమి), పడమర: సర్వే నెం.229, & 230. షెడ్యూలు-బి: 2పటాన్‌చెరు గ్రామం, పట్టణం మరియు మండలం , సంగారెడ్డి జిల్లా, (పూర్వపు మెదక్ జిల్లా) వద్దగల సర్వే నెం.లు 229, 249, 250, 251, 264, 265, 266, 267, 268, 269, 270, 271, 272, 273, 274, 276, 277, 294, 295/A, 295/AA, 296, 297/A, 297/AA, 298, 299/A2, 302, 303/A, 303/AA, 304/A, 304/AA, 305/A, 305/AA, 305/3, 308/A, 308/AA, 308/E, 309, 310 లోని క్రుషి డిఫెన్స్ కాలనీగా తెలిసిన గేటెడ్ కమ్యూనిటి లోని 62.00చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతో 817.00చ.అ.ల కలిగిన బ్లాక్-3లోని మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.108 మొత్తం భాగం.సరిహద్దులు: ఉత్తరం:మెట్లు, దక్షిణం: ఫ్లాట్ నెం.107, తూర్పు: కారిడార్, పడమర: ఒపెన్ టు స్కై	12.07.24	11.07.2024 నాటికి రూ. 20,98,635/- (రూపాయలు ఇరవైలక్షల తొంభైఎనిమిది వేల ఆరు వందల ముప్పై ఐదు మాత్రమే)

ప్రదేశం: బంజారాహిల్స్, తేది: 30-07-2024. సం/- (అధీకృత అధికారి), పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

GRANULES **Granules India Limited**

Regd. Off: 2nd Floor, 3rd Block, My Home Hub, Madhapur, Hyderabad - 500081 (TS)
Phone: +91-40-69043500 Fax: +91-40-23115145 CIN: L24110TG1991PLC012471
E-mail: investorrelations@granulesindia.com URL: www.granulesindia.com

30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ. మిలియన్లలో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి
	30.06.2024	31.03.2024	30.06.2023	31.03.2024
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	11,798.65	11,757.79	9,855.16	45,063.67
పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల ఐటంలు మరియు/ లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	1,814.40	1,756.42	654.71	5,472.29
పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల ఐటెంలు మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	1,814.40	1,756.42	654.71	5,472.29
పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల ఐటంలు మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	1,346.48	1,296.47	478.95	4,053.10
పూర్తి సమగ్ర ఆదాయం	1,370.11	1,390.20	479.79	4,258.10
ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 1/-ల చొప్పున)	242.37	242.37	242.04	242.37
ఇతర ఈక్విటీ				32,013.07
వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ రూ. 1/-ల చొప్పున) (రూ.లలో)	(వార్షికంకానిది)	(వార్షికంకానిది)	(వార్షికంకానిది)	(వార్షికం)
- బేసిక్	5.56	5.35	1.98	16.73
- డైల్యూటెడ్	5.55	5.35	1.98	16.72

గమనిక:

1. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలు చేయబడిన ముగిసిన త్రైమాసికపు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనాకు పై పేర్కొన్నవి సారాంశం. సదరు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.granulesindia.com మరియు స్టాక్ ఎక్ఛేంజీ వెబ్‌సైట్లు అనగా NSE: www.nseindia.com & BSE: www.bseindia.com పై కూడా అందుబాటులో వున్నాయి.
2. పై పేర్కొన్న ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు 29 జూలై, 2024న ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 30 జూలై, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
3. ఇండియాలో సాధారణంగా ఆమోదించిన ఇతర అకౌంటింగ్ ప్రిన్సిపుల్స్ మరియు అందులో జారీచేయబడిన సంబంధిత రూల్స్‌తో చదవబడు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 క్రింద నిర్దేశించినట్లుగా కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015ను అనుసరించి పై పేర్కొన్న ఫలితాలు వున్నాయి.
4. స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క కీ నంబర్లు :-

(రూ. మిలియన్లలో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి
	30.06.2024	31.03.2024	30.06.2023	31.03.2024
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	8,519.50	9,401.91	8,210.00	37,550.91
పన్నుకు ముందు నికర లాభం	1,258.59	1,365.11	1,071.55	5,912.91
పన్ను తరువాత నికర లాభం	937.79	972.16	798.40	4,359.18

బోర్డు కొరకు మరియు తరపున
సం/-
డా.క్రిష్ణ ప్రసాద్ చిగురుపాటి
చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00020180

ప్రదేశం: హైదరాబాద్
తేది: 29 జూలై, 2024

COUNTRY CONDO'S LIMITED

CIN: L63040TG1987PLC007811
Regd. Office : # 7-1-19/3, 1st Floor, I. S. R. Complex, Kundanbagh, Begumpet, Hyderabad – 500 016, Telangana, India
Ph: 91-40-66533618; Email: info@countrycondos.co.in
Website: www.countrycondos.co.in

కంట్రీ కండోస్ లిమిటెడ్ యొక్క 37వ వార్షిక సర్వసభ్య సమావేశం

కంట్రీ కండోస్ లిమిటెడ్ ("ద కంపెనీ") యొక్క సభ్యుల 37వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) **శుక్రవారం, 30, ఆగష్టు, 2024 సా.02.00 గంటలకు (ఐఎస్‌టి)** వీడియో కాన్ఫెరెన్సింగ్/ఇతర ఆడియో-విజువల్ మాధ్యమం(విసి/ఓవిఎఎం) ద్వారా, కంపెనీల చట్టం, 2013 యొక్క నిబంధనలను అనుసరించి, చదవగల జనరల్ సర్క్యులర్ నెం. 14/2020 తేది : ఏప్రిల్ 8, 2020., నెం. 17/2020 తేది : ఏప్రిల్ 13, 2020., నెం.39/2020 తేది : డిసెంబర్ 31, 2020., నెం. 02/2021 తేది : జనవరి 13, 2021., నెం. 21/2021 తేది :డిసెంబర్ 14, 2021., నెం. 2/2022 తేది :మే 5, 2022., నెం. 11/2022 తేది : డిసెంబర్ 28, 2022 మరియు నెం.09/2023 తేది : సెప్టెంబర్ 25, 2023., కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (సంయుక్తంగా 'సర్క్యులర్లు'గా పిలువబడును) ప్రకారం, ఎజిఎం నోటీసులో పేర్కొన్న అంశాలకు అనుగుణంగా వాణిజ్య నిర్వహణలో భాగంగా నిర్వహించబడును.

సర్క్యులర్స్‌కు అనుగుణంగా, ఏజిఎం నోటీసు యొక్క ఎలక్ట్రానిక్ కాపీలు మరియు 2023-24 ఆర్థిక సంవత్సరం వార్షిక నివేదిక, కంపెనీతో సభ్యులు ఎవరివైతే ఇ-మెయిల్ ఐడిలు రిజిస్టర్ అయి ఉన్నాయో వారందరికీ పంపించబడును. ఈయొక్క డాక్యుమెంట్లు కంపెనీ వెబ్‌సైట్ https://countrycondos.co.in వద్ద కూడా లభించును. సభ్యులు ఎవరైతే, ఇప్పటివరకూ ఇ-మెయిల్ చిరునామాలు రిజిస్టర్ చేసుకోలేదో, వారు తమ పేరు, ఫోలియో నెం., ఇ-మెయిల్ ఐడి ఇవ్వడం ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని కోరుతున్నాం. దాంతో, info@countrycondos.co.in కు ఇ-మెయిల్ పంపడం ద్వారా ఏజిఎం పిలుపు నోటీసు, వార్షిక నివేదిక & ఇతర డాక్యుమెంట్లు ఎలక్ట్రానిక్ విధానంలో స్వీకరించుటకు అనుమతించబడును.

సభ్యులు ఎవరైతే భౌతిక వాటాలు కలిగి ఉంటారో లేదా ఎవరైతే కంపెనీతో ఇ-మెయిల్ ఐడిలు రిజిస్టర్ చేసుకొని ఉండరో, ఏజిఎం నిర్వహణ నోటీసులోని ప్రొసీజర్ మరియు సూచనలను అనుసరించడం వారు కూడా ఓటు వేయుటకు వీలుంటుంది.

For M/s.COUNTRY CONDO'S LIMITED
సం/-
డి. కృష్ణకుమార్ రాజు
వైస్-చైర్మన్ & సిఇఓ
DIN: 00115553

ప్రదేశం : హైదరాబాద్
తేది : 30/07/2024.

IN THE DEBTS RECOVERY APPELLATE TRIBUNAL AT KOLKATA
9, ఓల్డ్ పోస్టాఫిస్ స్ట్రీట్, 7వ అంతస్తు, కోల్‌కత-700001

Misc Appeal Dy No.603 of 2024

(ఓ.ఎస్.నెం./219/2010లో ఒ.ఎ.1823/2018 ప్రకారం డిఆర్‌టి-1, హైదరాబాద్)

ఇండియన్ బ్యాంక్.. .....అప్పెలంట్

వర్సెస్

మెసర్స్ ప్రత్యాంకర ఎలక్ట్రానిక్స్ ప్రయివేట్ లిమిటెడ్ & అదర్స్. .....రెస్పాండెంట్స్

టు,

శ్రీ అల్లూరి మహేష్ రాజు, తండ్రి: వెంకటపతి రాజు, హిందూ, వయస్సు: 57ఏండ్లు, ప్లాట్ నెం.60, సిద్దార్థ నగర్, ఎస్‌ఆర్ నగర్, హైదరాబాద్-500038 (రెస్పాండెంట్ నెం.2)

సమ్మన్లు

1. ఏదైతే, పైన పేర్కొన్న అప్పెలెంట్ రికవరీ ఆఫ్ డెట్స్ అండ్ బ్యాంక్రప్సీ యాక్ట్,1993లోని సెక్షన్ 20 ప్రకారం గౌరవ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-1, హైదరాబాద్ వారు, మరి ఇతర ఉపశమణం కోసం జారీ చేసిన ఆదేశాలపై అప్పీల్ దాఖలు చేశారు. ఇందుమూలంగా తమరికి తాఖీదు ద్వారా తెలియజేయునది ఏమనగా తమరు మా ఎదుట హాజరు కావాలి మరియు తమరి యొక్క రిట్టెన్ స్టేట్‌మెంట్‌ను గౌరవ ట్రిబ్యునల్ ఎదుట **తేది:27-08-2024న గం.10-30 నిమిషాలకు** లేదా గౌరవ ట్రిబ్యునల్ వారి యొక్క సౌకర్యవంతమైన సమయంలో తమరి యొక్క క్లెయిమ్‌పై సమాధానం నిమిత్తం దాఖలు చేయాల్సి ఉంటుంది.
2. ఒకవేళ తమరు ఏమైనా డాక్యుమెంట్లను సమర్పించదలచినట్లయితే తమరి యొక్క రిట్టెన్ స్టేట్‌మెంట్‌తో పాటుగా సమర్పించాల్సి ఉంటుంది.
3. గౌరవ ట్రిబ్యునల్ ఎదుట హాజరయ్యే క్రమంలో తమరి యొక్క రిజిస్టర్డ్ చిరునామాతో పాటుగా మీ యొక్క మెమో ఆఫ్ అప్పియరెన్స్ నేరుగా లేదా తమరి యొక్క ప్లీడర్/ అడ్వొకేట్ ద్వారా దాఖలు చేయాల్సి ఉంటుంది. 4. దయచేసి ఈ నోటీసు ద్వారా తమరు గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఒకవేళ తమరు దిగువ పేర్కొన్న తేదీ రోజున గైర్హాజరైనట్లయితే మీ యొక్క హాజరు లేకున్నప్పటికీ విచారణ చేపట్టబడునని తెలియజేయనైనది.

గౌరవ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు నా ద్వారా 24, జులై, 2024 తేదీన ఇవ్వబడిన నోటీసు

సం/- అధీకారి సంతకం
సమ్మన్లు జారీ చేసేందుకు నియమితులైన అధీకృత అధికారి

AUROBINDO PHARMA LIMITED

(CIN - L24239TG1986PLC015190)
Regd. Office: Plot No.2, Maithrivihar, Ameerpet, Hyderabad – 500 038, Telangana, India
Tel No. +91 40 2373 6370, Fax No. +91 40 2374 1080
Corp. Office : Galaxy, Plot No.1, Survey No.83/1, Hyderabad Knowledge City, Raidurg Panmaktha, Hyderabad – 500 032, Telangana, India, Tel No. +91 40 66725000 / 66721200
Fax No. +91 40 67074044; E-mail: info@aurobindo.com; Website: www.aurobindo.com

వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి)/అదర్ ఆడియో విజువల్ మీన్స్ (ఓఏవిఎం) ద్వారా నిర్వహించబడు 37వ వార్షిక సర్వసభ్య సమావేశం గురించిన వాటాదారులకు ప్రకటన

కంపెనీ యొక్క ఏజిఎం నోటీసులో పేర్కొన్నట్లు లిస్ట్‌చేయబడిన వ్యాపార నిర్వహణకు ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరు లేకుండానే సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) (ఇకమీదట